## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా ఆంధ్ర పెద్ద అప్ప మరియు చిన్న వెంకటమ్మ గార్ల పేరుతో అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

## నలుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్



యాడికి, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
యాడికి మండలం వేములపాడు గ్రామములో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 6360 రూ-పాయల నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు యాడికి సీఐ ఈరన్న తెలిపారు. యాడికి మండల పరిధిలో ఎవ ైనా పేకాట ఆడిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని మరియు ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాల గురించి గానీ గొడవల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 గానీ యాడికి పోలీసు వారికి గాని తెలియజేయాలని సిఐ ఈరన్న తెలిపారు.

## హెచ్ఐవిగురించి చర్చిద్దాం - హెచ్ఐవిని నివారిద్దాం



ఉరవకొండ, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోనిపాత బస్టాండ్ లోని స్థానిక టవర్ క్లాక. దగ్గర , గుంతకల్లు రోడ్డు దగ్గర కూడలిలో ఎయిడ్స్,వ్యాధి ప్రచార రథం రావడం జరిగింది. ప్రచార రథం అవుట్ రీచ్ వర్కర్లు రేణుక , షకీలా, పావని ప్రచార రథంలో పాల్గొని హెచ్ఐవి ఎయిడ్స్,వ్యాపించే పద్ధతి ,హెచ్ఐవి వ్యాప్తి నివారణ చర్యలు గురించి వివరిస్తు కర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ పాల్గొని ఎయిడ్స్,వ్యాధి గురించి వచ్చిన ప్రచార రథం లో చూపించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ప్రజలకు కరపత్రాలు లు పంపిణి చేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయిలో గెలుపొందిన క్రీడాకారునికి నగదు అందజేత



ఉరవకొండ, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఉరవకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి స్పార్క్ తకరా పోటీలకు ఉరవకొండ లయన్స్ క్లబ్ తరపున 5 వేలు రూపాయలు విరాళాలు అందజేశారు. . ఈ మొత్తాన్నిటోర్నమెంట్ ఆర్గనైజర్ మారుతి కి ఎస్ డి ఓ సమక్షంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు బి లక్ష్మీనారాయణ, ఆర్ సి టి,గణేష్ బాబ ఎన్ మల్లికార్జున,. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## శ్రీ సాకే త్రిలోకనాథ్ ని సత్కరించిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు



అనంతపురం, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రములోని జిల్లా పోలీస్ కార్యాలయము లో ఇటీవలే ఎస్.ఐ గా పదోన్నతి పొందిన జిల్లా పోలీస్ అధికారుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ సాకే త్రిలోకనాథ్ ని సత్కరించిన టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు

## దసరా సెలవులు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తారా లేదా?

తాడిపత్రి, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
అనంతరం జిల్లా తాడిపత్రి పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు ట్యూషన్ ల పేరుతో, ప్రత్యేక స్టడీ అవర్స్ పేరుతో పిల్లలకు, ప్రత్యేక క్లాసులు నిర్వహించుకుంటున్నారు. విద్యా వ్యవస్థలో ఉన్నతాధికారులు పట్టించుకుంటున్నారా లేదా? పిల్లలకు సెలవుల దినాల్లో కూడా, తల్లిదండ్రులతో, బంధువులతో, గడిపే సమయం లేకుండా పోతుంది. సెలవులు ఎందుకు?

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించిన మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్



అనంతపురం, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గురుస్వామి అధ్యక్షత వహించారు. సీనియర్ కోచ్ శాంతరాజ్, సీనియర్ క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యానికి క్రీడలు చాల అవసరమని క్రీడాకారులకు నిత్యం సాధన చేయాలని, గురువులు చెప్పినట్లుగా విని ఆటలో నైపుణ్యం పెంచుకోవాలని, క్రీడలను ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ప్రోత్సహిస్తుందని, చిన్నారులను క్రీడల్లో రాణించడానికి తల్లిదండ్రులు చూపిస్తున్న చొరవ వెలలేనిది అని కొనియాడారు. అనంతరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సభ్యులు మచ్చా రామలింగరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు కేశవయ్య, మనీంద్ర, వెంకటేశులు, సాయి తేజ, అంజూమ్, సానియా, కృష్ణ బాబు, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు 90 శాతం సబ్సిడీతో పప్పు శనగను పంపిణీ చేయాలి సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెన్నారాయుడు



ఉరవకొండ, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
రబీ సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా నియోజకవర్గంలో రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో పప్పు సెనగ, పెసర, అలసందులు విత్తనాలు మరియు ఎరువులు, పురుగుల మందులను అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. చెన్నారాయుడు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సకాలంలో వర్షాలు వస్తున్నందున రైతులందరూ కూడా రబీ సీజన్లో విత్తన సాగకు సిద్ధమవుతున్నారని ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు సబ్సిడీ విత్తనాలు సరఫరా పై ఏలాంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఏమాత్రం జాప్యం చేయకుండా విత్తనాలను సరఫరా చేయాలన్నారు. అలాగే ఉరవకొండ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలను, పురుగుమందులను విక్రయిస్తున్న షాపు య-జమానులపై చర్యలు తీసుకోవాలన్నారు

## ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని అఖిలపక్ష సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



అనంతపురం, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం ప్రెస్ క్లబ్ నందు ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని అఖిలపక్ష సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు గారు మాట్లాడుతూ బడుగు బలహీన పేద ప్రజల పెన్నిధి ఆర్ డి టి సంస్థ ఎన్నో సేవలు అందిస్తున్న రాయలసీమ రాళ్ల సీమ అనంతపురం జిల్లా నందు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు స్పెయిన్ దేశంలో పుట్టి మన దేశానికి వచ్చి ఎంతో అభివృద్ధి పదంలో నిరుపేదలను ఆర్థిక విద్య వైద్య వివిధ రంగాల అభివృద్ధి పథంలో నిలిపిన ఆర్డిటిని వెంటనే రెన్యువల్ చేయాలని లేని పక్షాన ఢిల్లీ పార్లమెంటు ను ముట్టడించి బిజెపి ప్రభుత్వాన్ని కూటమి ప్రభుత్వాన్ని నిరుపేద కాలనీలో తిరగనివ్వమని ఈ సందర్భంగా అన్నీ రాజకీయ పార్టీ లు కుల సంఘాల ఐకమత్యంతో ఢిల్లీని బద్దలు కొట్టే విధంగా పోరాడుతామని తెలపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ సంఘాల ప్రజాప్రతినిధులు కుల సంఘాల నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి గేయానంద సాకే హరి చిన్న పెద్దన్న అక్కులప్ప కెపి నారాయణస్వామి సామ్రాట్ మధు బిసిఆర్ దాస్ వివిధ సంఘాల తదితరనాయకులు పాల్గొన్నారు

## నేడు ప్రారంభం కానున్న అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు



యాడికి, సెప్టెంబర్ 21(అనంత ప్రభ)
హిందువులకు ముఖ్యమైన పండుగల్లో దసరా అతి పెద్దది. దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పురాణాలు చెబుతున్నాయి. యాడికి మండలము అంతటా నేటి నుండి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. నేటి నుండి ప్రారంభ కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ రెండవ తేదీ విజయదశమి రోజుతో ముగియనున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి, సంత మార్కెట్ నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి మాత, కోన రోడ్డు నందు శ్రీ చౌడేశ్వరి దేవి, వైశ్య వీధిలో కొలువైన శ్రీ వాసవి మాత మరియు కొండమీద వెలసిన శ్రీ విజయాంబికా పార్వతీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది దసరా నవరాత్రులు తొమ్మిది రోజులు కాకుండా 11 రోజులు వచ్చినట్లు పండితులు చెబుతున్నారు. 11 రోజులపాటు ఒక్కో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. గ్రామాల్లోని ప్రతి అమ్మవారి ఆలయాలు శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వాలంకరణలతో ముస్తాబవుతున్నాయి

## నాయి బ్రాహ్మణులను కులము పేరుతో విమర్శించడం తగదు



యాడికి, సెప్టెంబర్ 21(అనంత ప్రభ)
నాయి బ్రాహ్మణులను కులము పేరుతో విమర్శించడం తగదని యాడికి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు హెచ్చరించారు. ఆదివారం యాడికి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే రాజకీయ విమర్శల నేపథ్యంలో పనిలేని మంగలోడు ఏదో బొచ్చు అంటూ విమర్శించారని, ప్రజలకు మంచి పరిపాలన అందించాలని బాపట్ల ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకోవడం జరిగిందని కానీ ఎమ్మెల్యే కులాన్ని ప్రత్యేకంగా చిన్న చూపుతో చూసి మాట్లాడడం తగదని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వలన రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులందరూ ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ ఈ వ్యాఖ్యల పట్ల చాలా బాధపడుతూ మనోవేదనకు గురి అవుతున్నారని, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సమంజసం కాదని యాడికి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు ఎమ్మెల్యే గారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు రామేశ్వరుడు, సంజీవరాయుడు, రామసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, ఓబులేసు, వెంకట రంగనాయకులు, నారాయణస్వామి, అశోక్, నరేష్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రామాంజనే-యులు, బాలాంజనేయులు, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు

## పల్లకి లో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి బాబు ఆదివారం రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళ హారతి నిర్వహించిన అనంతరం స్వామివారు పల్లకిలో భక్తులు దర్శనమివ్వగా భక్తులు స్వామివారి అభిషేకాల యందు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 24న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు



ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు తేది 24-9-2025 , బుధవారం ఉదయం 9 గంటలకు దేవస్థానంలో హుండీ లెక్కింపు హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపబడును . ఈ కార్యక్రమంలో పాల్గొనువారు సాంప్రదాయ దుస్తులు ( పంచ ,కండువా ) ధరించి పాల్గొనవలసినదిగా కొరడమైనది .

## నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి, తిమ్మారెడ్డి లకు ఘన నివాళులు




అనంత, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి ఆదివారం రోజున పెద్దల పండుగ సందర్భంగా తన తండ్రి నారాయణ రెడ్డి కి మరియు సోదరులు రవీంద్రారెడ్డి కి మరియు తిమ్మారెడ్డి గార్ల చిత్రపటాలకు అనంతపురంలోని తన స్వగృహంలో నివాళు లర్పించిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి నివాళు లర్పించారు.

## శ్రీ వసికేరప్ప స్వామి వారికి అమావాస్య పూజ కార్యక్రమాలు



ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆదివారం రోజున శ్రీ ఒసికేరప్ప స్వామికి అమావాస్య సందర్భంగా నవరాత్రులలో పూజలు స్వస్తి పుణ్యా వచనం నవగ్రహ పూజ కలశపూజ స్వామి వారి రుద్రాభిషేకం మహా మంగళాహారతి నిర్వహించారు. పూజ చేయించినవారు మదినేపల్లి నీళ్ల పాల వాసుదేవ భార్య నాగలక్ష్మి, కుమారుడు గోపాల్, కుమార్తె, మౌనిక అనంతపురం వాస్తువులు,పూజారప్ప సనప గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజయవాడకు తరలిపోయిన కౌలు రైతులు



ఉరవకొండ, సెప్టెంబర్ 21 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం నాయకుడు వెంకటేశు లు మాట్లాడుతూ కౌలురైతుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తున్నామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకులో రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు ఈ కాప్ నమోదు చేయాలన్నారు.